## బోర్ డ్రిల్ ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):సూరారం కాలనీ లో పార్క్అభివృద్ధి తో పాటు వాకింగ్ ట్రాక్ ను బోర్ కొరకు సుమారు 11లక్షలతో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా బోర్ డ్రిల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి.కాలనీ ల అభివృద్ధి తో పాటు పార్కులను అందరికి అందుబాటులోకి తీసుకు వస్తానని కార్పొరేటర్ స్థానికులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు,ఎమ్మెల్యే వివేకానంద ల సహకారం తో పార్క్, వాకింగ్ ట్రాక్,బోరు డ్రిల్ పనులకు జిహెచ్ఎంసి నిధులు మంజూరు చేయడం జరిగింది అని కార్పొరేటర్ అన్నారు.డివిజన్ లోని అన్ని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలు ఉపయోగించు కోనేలాచేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డితో పాటు డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, మహిళా అధ్యక్షురాలు మంగ,ప్రధాన కార్యదర్శి పద్మావతి, వరలక్ష్మి, కాలనీ మహిళలు మరియు స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు,సాయి, కృష్ణ రెడ్డి,మల్లారెడ్డి,వెంకట్ రెడ్డి,తిరుపతి, విజయ్, ప్రభాకర్రాజుగౌడ్, జహంగీర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## తిమ్మాపూర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్...



ప్రజావినికిడి,(కొత్తూరు):డిసెంబర్ 29:
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ జాతీయ రహదారిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్ తో కలిసి ఘన స్వాగతం పలికి బొకే,శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గుడాల అనిల్, షాద్ నగర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ కోస్గి మహేష్, శివకుమార్,శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ కొత్త లోగో విడుదల

ప్రజావినికిడి,(హైదరాబాద్):




తెలంగాణ పోలీస్ కొత్త లోగోను పోలీస్ శాఖ విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ ట్విట్టర్ ఖాతాలో కొత్త లోగోను పోస్ట్ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. తెలంగాణలో గతంలో ఉన్న అధికారిక పేర్లలో మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర అధికారిక పేరుగా ఉన్న తెలంగాణ స్టేట్‌ను కేవలం తెలంగాణాగా మార్చింది. ఈ నేపథ్యంలోనే పలు ప్రభుత్వ కార్యాలయాలు తమ శాఖలకు ముందు ఉన్న టిఎస్ పేరును తొలగించి టిజిగా మార్పులు చేశారు. దీంతో తెలంగాణ పోలీస్ కూడా తమ శాఖకు సంబంధించిన అధికారిక చిహ్నంలో మార్పులు చేసింది. గత లోగోలో ఉన్న తెలంగాణ స్టేట్ పోలీస్ తొలగించి తెలంగాణ పోలీస్ అనే పేరుతో కొత్త లోగోను విడుదల చేసింది. గత లోగోలో కేవలం స్టేట్ అనే పదాన్ని తొలగించి కొత్త చిహ్నాన్ని ఆవిష్కరించింది. దీంతో పోలీస్ శాఖ అధికారిక చిహ్నం తెలంగాణ స్టేట్ పోలీస్ నుంచి తెలంగాణ పోలీస్‌గా మారింది.

# ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన నాగార్జున

### మన్ కీ బాత్ నిర్వహించిన ప్రధాని మోదీ అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రత్యేక ప్రస్తావన

### మోదీ మాటలు తమకు అమితానందం కలిగించాయన్న నాగార్జున


ప్రజావినికిడి,(హైదరాబాద్):



ప్రధాని నరేంద్ర మోదీకి టాలీవుడ్ సీనియర్ హీరో నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఎందుకంటే... ఇవాళ మోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రస్తావించారు. తెలుగు సినిమా స్థాయిని పెంచిన నటుడు అక్కినేని నాగేశ్వరరావు అని, ఆయన తన సినిమాల్లో భారతీయ విలువలు, సంప్రదాయాలను, సంస్కృతిని చక్కగా చూపించేవారని మోదీ కొనియాడారు. దీనిపై నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. “ఐకానిక్ దిగ్గజాల సరసన మా నాన్న గారిని కూడా గౌరవించినందుకు ప్రధానమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అది కూడా, మా నాన్న గారి శతజయంతి వేళ ఈ ప్రస్తావన తెచ్చినందుకు ధన్యవాదాలు. భారతీయ సినీ రంగం పట్ల ఆయన దూరదృష్టి, ఆయన అందించిన సేవలు అనేక తరాల వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ఇవాళ మీ ప్రత్యేక ప్రస్తావనతో మా కుటుంబానికి, మా నాన్న గారి నటనను ప్రేమించే అసంఖ్యాక అభిమానులకు అమిత సంతోషం కలిగింది” అని నాగార్జున వివరించారు.

## రాష్ట్ర ప్రజలపై స్వామివారి కర్ణ కటాక్షాలు ఉండాలి...

### - అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





ప్రజావినికిడి, (శంషాబాద్)డిసెంబర్ 29:

రాష్ట్ర ప్రజలపై స్వామివారి కర్ణ కటాక్షాలు ఉండాలి ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ అయ్యప్ప గుడిలో జరిగిన పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేంద్రనగర్ శాసనసభ్యుడూ ప్రకాష్ గౌడ్ అదేవిధంగా సీనియర్ నాయకులు గణేష్ , మహేందర్ రెడ్డి,డి వెంకటేష్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ బొమ్మ దనకర్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ చిన్న గోల్కొండ మిత్రబృందం అందరూ పాల్గొన్నారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప ఆలయంలో పూజలు చేసి ప్రతి ఒక్కరిపై ఆ అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని చెప్పి తెలియజేశారు.

# నిరుపేద అర్కిటెక్ట్ విద్యార్థిని ప్రణవి ఇటలీ విద్యకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండ..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
నాకు ఇటలిలోని ప్రఖ్యాత విద్యాసంస్థ పొలిటెన్సికో డి టోరినో (పొలిటో) లో అర్కిటెక్చర్ కన్ స్ట్రక్షన్ లో మాస్టర్స్ లో సీటొచ్చింది.కానీ, ఆర్థికంగా మా కుటుంబం అంత భరించేస్థితిలో లేదు సర్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రణవి చొల్లేటి అనే విద్యార్థిని విన్నవించింది.విషయం తెలుసుకున్న మంత్రి.. ఆదివారం రోజు ఉదయం ఇంటికి పిలిపించుకొని లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అందించడమే కాదు, నీ చదువుకు అండగా ఉంటా అంటూ భరోసా ఇచ్చారు.ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చదువు ఆగిపోతే..వారి జీవితం



ఆగిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు. ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి చదువు ఆగిపోకుడదని తెలిపిన ఆయన.. జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్కటేనని..అయన అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహాయంపై ప్రణవి ఆనందం వ్యక్తం చేశారు.నా పరిస్థితి ఇలా ఉందని తెలియగానే.. స్పందించి నువ్వెం భయపడకు ప్రణవి, నేనున్నా అని భరోసా ఇచ్చారని..ఆదివారం రోజు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు.అందించిన తోడ్పాటుతో ఉన్నత చదువులు పూర్తి చేసి జీవితంలో స్థిరపడి నాలాంటి వాళ్లకు తోడుగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. కోమటిరెడ్డి ఇప్పటికే ప్రతిభ కలిగి,ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎందరో విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి మంచి మనసుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రణవి తెలిపారు.

### రెడ్డి హాస్టల్ అల్యూమ్ని ఛైర్మన్ గా ఎన్నుకున్నందుకు..నా మీద పెట్టిన నమ్మకాన్ని

# వమ్ముచేయకుండా ఆ బాధ్యతలను నిర్వర్తిస్తా

### రెడ్డి హాస్టల్ మొదటి అల్యూమ్ని సమావేశానంతరం మీడియాతో మంత్రి కోమటిరెడ్డి

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
-రెడ్డి హాస్టల్ అల్యూమి- ఛైర్మన్ గా ఎనుకునందుకు..నా మీద పెట్టిన నమ్మకాని- వమ్ముచేయకుండా ఆ బాధ్యతలను నిర్వర్తిస్తా
- మంత్రిగా ఎంత బిజీగా ఉన-ప్పటికి.. హాస్టల్ అవసరాలను ఎప్పటికప్పుడు తీరుస్తా
-హాస్టల్ కోసం ఒక ఎకరం భూమి కావాల్సి ఉంది.రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి ప్రభుత్వంలో చర్చించి బడ్జెట్ మంజూరీ చేయిస్తా.
-రెడ్డి హాస్టల్ లో అని- కులాలవారు చదువుకుంటారు.
-అని- వర్గాల ప్రజలకు విద్య అందుబాటులో ఉండాలని ఆ రోజు రాజ బహద్దుర్ వెంకట రామారెడ్డి రెడ్డి హాస్టల్ తో పాటు అనేక విద్యాసంస్థలను స్థాపించారు.
-ఇంత మంచి ఆర్గానైజేషన్ లో నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తాను



## పొలిటికల్ కామెంట్స్

-ఓఆర్ఆర్ అమ్ముకున-వాళ్లపై విచారణకు ఆదేశించాం %-% మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
-ఎని-కలకు ముందు గత ప్రభుత్వం 7,300 కోట్లకు ఓఆర్ఆర్ ను అమ్ముకుంది
-హరీష్ రావుకు, మామ మీదనో, బామ్మర్ధి మీదనో కోపం ఉంది.. అందుకే అసెంబ్లీలో విచారణకు డిమాండ్ చేశారు
-ఈ ఫార్ములా రేసులో ఒకరో ఇద్దరో జైలుకు పోతారు.
-50 శాతం తెలంగాణను నగరీకరణ చేసేందుకు ఉపయోగపడే అద్భుతమైన ప్రాజెక్టు రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)
-2017లో ఇన్ ప్రిన్సిపుల్ గా మంజూరీ అయినప్పటికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోవడం వల్ల ఈ ప్రాజెక్టు పట్టాలెక్కడానికి 6 ఏండ్లు ఆలస్యం అయ్యింది.
-నేను మంత్రి పదవి చేపట్టిన రెండో రోజే డిసెంబర్ 9వ తారీఖున కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఆర్ఆర్ఆర్ విన-వించా..
-ముఖ్యమంత్రి తో కలిసి అనేకసార్లు కేంద్ర పెద్దలను కలిశాం..
-ఆనాడు రాజశేఖర్ రెడ్డి జైకా సంస్థ ద్వారా 6500 కోట్ల రూపాయల రుణం తెచ్చి మూడేండ్లలో ఓఆర్ఆర్ ను నిర్మించారు.
-అక్కడే 24 నెలల్లో శంషాబాద్ లో ఎయిర్ పోర్టును నిర్మించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసి ఆ ప్రాంతాని- అభివృద్ధి..
-కేసిఆర్ మొన- ఎలక్షన్ల ముందట ఓఆర్ఆర్ ను 7300 కోట్లకు అమ్మేసిండు.
-ఓఆర్ఆర్ నిర్మాణానికి ఆ రోజుల్లో 6500 కోట్లు అయితే, అక్కడ భూమి విలువ లక్ష కోట్లుంటే కేవలం 7300 కోట్లకు కేసిఆర్ అమ్ముకోవడం దారుణం..
-ఆర్ఆర్ఆర్ ను కేసిఆర్ ఆరు సంవత్సరాలు పెండింగ్ లో పెట్టిండు.మేం వచ్చే మూడేండ్లలో ఆర్ఆర్ఆర్ ను నిర్మిస్తాం.
-మొన- వారం రోజులు ఢిల్లిలో ఉండి నితిన్ గడ్కరీ గారిని కలిసి అడిగితే 20 రోజుల్లో టెండర్లు పిలుస్తామని చెప్పారు.పిలిచారు.
-ముఖ్యమంత్రి,నేను అనేకసార్లు ప్రధాని నరేంద్రమోదీ ని,కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన-వించాం.
-బీఆర్ఎస్ పార్టీ లోపభూయిష్టమైన విధానాలతో హైదరాబాద్ లో సామాన్యులకు సొంతిళ్లు భారమైంది.
-తెలంగాణ ప్రజలకు కేంద్రం ఇచ్చిన కానుక రీజినల్ రింగ్ రోడ్డు-ఆర్ఆర్ఆర్ ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే నేను,నా వెనక ముఖ్యమంత్రి,మా అధికార బృందం అంతా కలిసి ఏడాదిలో ఆర్ఆర్ఆర్ సాధించాం.-మార్చిలో ఆర్ఆర్ఆర్ పనులు ప్రారంభిస్తాం.. మూడేండ్లలో పూర్తి చేస్తాం.మా పోటి ప్రపంచంతోనే..-ఆర్ఆర్ఆర్ టెండర్లపై సిట్ విచారణ కావాలని హరీష్ రావు అడిగారు.. ప్రభుత్వం సిట్ వేసింది-చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది-రూ.500 గ్యాస్ సిలిండర్ ఇస్తునా-ం, 50 లక్షల కుటుంబాలకు ఫ్రీ కరెంట్ ఇస్తునా-ం, 100 కోట్ల మంది అక్కా చెల్లెండ్లకు ఉచిత బస్సు ప్రయాణం చేయించాం,56 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 75 ఏండ్ల చరిత్రలో ఏ ప్రభుత్వం పెంచనంతగా..హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను 40 శాతం పెంచాం.-10 శాతం పెంచాలని ప్రభుత్వాని- కోరితే.. మా ముఖ్యమంత్రి 40 శాతం పెంచారు.-7 లక్షల కోట్ల అప్పులుంటేనే ఇంత అభివృద్ధి చేసినం.. యేడాదిలో ఈ అభివృద్ధి అంతా జరిగి అప్పులు తీరితే అద్భుతాలను చూపిస్తాం అని ఆయన అనా-రు.

